ఇల్లు దగ్ధం

దగ్ధమైన బీరువా

ఆసిఫాబాద్, జనవరి25: షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు చౌక్ సమీపంలో జరిగింది. పాత అశోక్ ఇంట్లో మొదటి అంతస్తులో అద్దెకు ఉంటున్న గోల్డ్ స్మిత్ సత్యనారాయణ నిద్రిస్తుండగా, ఉదయం నాలుగు గంటల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచి మళ్లీ వచ్చింది. ఉదయం లేచి చూడగానే వంట రూమ్‌లో పెద్ద మొత్తంలో పొగ ఉండడంతో గుర్తించి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక వాహనం వచ్చే సరికి నష్టం జరిగిందని తెలిపారు. 20 గ్రాములు బంగారం, కిలో వెండి, మూడు లక్షల రూపాయలతో పాటు, బీరువా, ఫ్రిడ్జ్ కాలిపోయాయని సుమారు రూ.7 లక్షల వరకు నష్టం వాటిల్లిందని తనను ఆదుకోవాలని కోరాడు. రెవెన్యూ సిబ్బంది వచ్చి పంచనామా నిర్వహించారు.

వారసంతలో అన్నదానం

అన్నదానం చేస్తున్న సొసైటీ సభ్యులు

రెబ్బెన, జనవరి 25: గోలేటిటౌన్‌షిప్‌లో ప్రతి గురువారం జరిగే వారసంతలో గోలేటి సోషల్ వేల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారసంతకు కురగాయాలు అమ్మడానికి వచ్చిన వారికి అన్నదానం చేసినట్లు సభ్యులు వసీం, మోయిజ్, సైఫ్, నయీం పేర్కొన్నారు. గత 25 వారాల నుంచి ప్రతివారం అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనది

- ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు
- ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం
- జిల్లా వ్యాప్తంగా అవగాహన ర్యాలీలు

అంబేద్కర్ చౌక్ : మానవహారంగా ఏర్పడి ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

కాగజ్‌నగర్ టౌన్ : ర్యాలీలో పాల్గొన్న ఆర్డీవో, తహసీల్దార్, డీఎస్పీ, అధికారులు

దహెగాం, జనవరి 25: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. తహసీల్దార్ కవిత ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం జాతీయ ఓటరు దినోత్సం నిర్వహించారు. విద్యార్థులు, ఉద్యోగులు మండల కేంద్రంలో ర్యాలీ తీశారు. అంగడి బజారులో మానవహారంగా ఏర్పడ్డారు. తహసీల్దార్ కవిత, ఎంపీటీసీ రాపర్తి జయలక్ష్మి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్, ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్, డీటీ లత, తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ పట్టణంలో..
ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జనవరి 24: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు మానవహారంగా ఏర్పడి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాందాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్‌రావు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

నవేగాంలో..
రెబ్బెన, జనవరి 25: మండలంలోని నవేగాం గ్రామ పంచాయతీలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నవేగాం సర్పంచ్ వడై మాధవి ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం ర్యాలీ నిర్వహించి, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ఓటర్లకు సన్మానం..మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా స్కూల్ విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ ఓటర్లు, దివ్యాంగులు, యువ ఓటర్లను శాలువాతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సమీర్, ఆర్ఐ ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

జైనూర్‌లో..
జైనూర్,జనవరి 25: మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎంపీడీవో ప్రభుదయా, ఎస్ఐ సందీప్ కుమార్, తహసీల్దార్ తిరుపతి, ఆర్ఐ వాగ్మారే సుధాకర్, పంచాయతీ ఈవో శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మెస్రం పార్వతీలక్ష్మణ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మెస్రం అంబాజీ, ఉపసర్పంచ్ అబ్బు, తదితరులున్నారు.

పెంచికల్ పేట్‌లో..
పెంచికల్ పేట్,జనవరి25: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో అధికారులు, ప్రజాప్రతినిధులు ర్యాలీ తీసి, ప్రధాన చౌరస్తాలో మానవహారంగా ఏర్పడ్డారు. తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో గంగా సింగ్, ఆర్ఐ సురేశ్, సర్పంచ్ జాజిమొగ్గ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతి, తదితరులున్నారు.

బెజ్జూర్‌లో..
బెజ్జూర్, జనవరి 25 : మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ర్యాలీ తీశారు. తహసీల్దార్ భూమేశ్వర్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టీ)లో..
సిర్పూర్(టీ), జనవరి 25: మండలకేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని జడ్పీ పాఠశాల నుంచి బస్టాండ్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలసి భారీ ర్యాలీ తీశారు. అనంతరం బస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. ఓటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఎంపీడీవో రాజేశ్వర్, ఎస్ఐ భోజీరావు, ఆర్ఐలు ముబిన్, జుగాజీరావు పాల్గొన్నారు.

కెరమెరిలో..
కెరమెరి, జనవరి 25: ఓటు హక్కును ప్రజలు స్వచ్ఛందంగా వినియోగించాలని ఎంపీడీవో మహేందర్, తహసీల్దార్ మున్నావార్ షరీఫ్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులు, కొత్త ఓటర్లను శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పరశురాములు, ఎఫ్ఆర్వో మజారొద్దీన్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం
కాగజ్‌నగర్ టౌన్, జనవరి 25 : ఓటు వజ్రాయుధంలాంటిదని కాగజ్‌నగర్ ఆర్డీవో సురేశ్ అన్నారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఆర్డీవో మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారంతా ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్, డీఎస్పీ కరుణాకర్, డిప్యూటీ తహసీల్దార్లు రఘునాథ్, రామ్‌లాల్, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో..
కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల నుంచి పెట్రోల్ బంక్ ప్రధాన రహదారి గుండా ర్యాలీ తీశారు. కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సింహం, ఎన్ఎస్ఎస్ అధికారి తూడూరు దత్తాత్రేయ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌటాలలో..
కౌటాల, జనవరి 25 : మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధ ఓటర్లు, వికలాంగ ఓటర్లను సన్మానించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవీందర్, ఎస్ఐ మధుకర్, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, ఎంఆర్ఐ దిలీప్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలకిషన్ రావు, ఎంపీవో మౌనిక, మండల సర్వేయర్ శ్రీకాంత్, కార్యదర్శి సుబ్బ సాయికృష్ణ, అంగన్వాడీ కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు, తదితరులున్నారు.

వాంకిడిలో..
వాంకిడి, జనవరి 25 : ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ప్రధానమని వాంకిడి తహసీల్దార్ రహీమొద్దీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీపీ, సర్పంచ్,వివిధ పార్టీల నాయకులు, రెవెన్యూ అధికారులు,కళాశాల పిన్సిపాల్, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముండే విమలా బాయి, సర్పంచ్ బండే తుకారాం, డిప్యూటీ తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది, నాయకులు దీపక్ ముండే, గుర్నులే నారాయణ,సచిత్, బీఎల్‌వోలున్నారు.

సిర్పూర్(యూ)లో..
సిర్పూర్(యూ), జనవరి 25 : మండల కేంద్రంలో విద్యార్థులతో పాటు వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతి నిధులు ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ర్యాలీ తీసి మానవహారంగా ఏర్పడ్డారు. ఓటు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావ్, తహసీల్దార్ ఎస్ రమేశ్, ఎంపీడీవో మధుసూదన్, ఆర్ఐ పవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జైనూర్ : ర్యాలీ తీస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు.

బెజ్జూర్ : ర్యాలీ తీస్తున్న విద్యార్థులు , ఉపాధ్యాయులు

రెబ్బెన : సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న తహసీల్దార్ సమీర్

గణతంత్ర వేడుకలకు ముస్తాబు

బెజ్జూర్ : ప్రాథమిక పాఠశాలలో తోరణాలు అతికిస్తున్న విద్యార్థులు

రెబ్బెన, జనవరి 25: మండలంలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర వేడుకలకు ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, పాఠశాలలు ముస్తాబు అయ్యాయి. గోలేటిటౌన్‌షిప్ లోని శ్రీ భీమన్న క్రీడా మైదానంలో సింగరేణి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం కోసం ఏర్పాట్లు పూర్తి చేసింది. జెండా ఆవిష్కరణ, ఉత్తమ ఉద్యోగుల సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం కోసం సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రంగు రంగుల తోరణాలు, మామిడి ఆకుల కట్టి అందంగా అలంకరించారు.

బెజ్జూర్‌లో..

వేడుకలకు సామగ్రి కొనుగోలు చేస్తున్న ప్రజలు

బెజ్జూర్, జనవరి 25 : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల కార్యాలయాల్లో శుక్రవారం నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు. జాతీయ జెండాలను ఎగుర వేసేందుకు గద్దెలను సిద్ధం చేశారు. తోరణాలు కట్టారు. అంబేద్కర్ చిత్ర పటాలు, తదితర సామగ్రి కొనుగోలు చేశారు.

బెల్లంపల్లి ఏరియా ఉత్తమ ఉద్యోగులు ఎంపిక

రెబ్బెన, జనవరి 25: బెల్లంపల్లి ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీ, గోలేటి సీహెచ్‌పీలలో విధులు నిర్వహిస్తున్న వారిలో నుంచి ఉత్తమ ఉద్యోగులుగా పలువురు ఎంపికైనట్లు బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీలో ఈపీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న గొల్ల క్రిష్ణ బెస్ట్ సింగరేణియన్‌గా, బెల్లంపల్లి ఏరియా ఏజీఎం ఈఅండ్ఎం మోకాళ్ల తిరుమలరావు బెస్ట్ అధికారిగా, ఖైర్‌గూడ ఓసీపీ ఈపీ ఆపరేటర్ మారం శ్రీనివాస్, ఖైర్‌గూడ ఓసీపీ ఫోర్‌మన్ ఎలక్ట్రికల్ ముట్టి వినోద్, గోలేటి సీహెచ్‌పీ జనరల్ మజ్దూర్ ఆకుల రాజమల్లులు ఎంపిక అయ్యారని చెప్పారు. బెస్ట్ సింగరేణియన్, బెస్ట్ అధికారులను కొత్తగూడెంలో జరిగే గణతంత్ర వేడుకల్లో సన్మానిస్తామని, ఏరియా స్థాయిలో ఉత్తమ ఉద్యోగులను గోలేటిలో జరిగే గణతంత్ర వేడుకల్లో సన్మానిస్తామని వారు తెలిపారు.

డిప్యూటీ సీఎంకు వినతి

ఉప ముఖ్యమంత్రికి సమస్యలను విన్నవిస్తున్న నాయకులు

రెబ్బెన, జనవరి 25: బెల్లంపల్లి ఏరియాలో నెలకొన్న పలు సమస్యలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లినట్లు బెల్లంపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఉపముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి ఏరియాలో నెలకొన్న పలు సమస్యలను చర్చించి, ఓసీపీ గనులు, అండర్‌గ్రౌండ్ గని తెరిపించే విధంగా కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి, నాయకులు సుభాష్, పుట్ట శ్రీనివాస్, రవీందర్, వెంకటేశ్‌లు ఉన్నారు.

ఖాందేవ్ సన్నిధిలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి పూజలు

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని సన్మానిస్తున్న తొడసం వంశీయులు

నార్నూర్, జనవరి 25: మండల కేంద్రంలోని ఖాందేవ్ ఆలయంలో తొడసం వంశీయుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి మహాపూ లు నిర్వహించి జాతరను ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి పాల్గొనగా, ఆలయ కమిటీ, తొడసం వంశీయులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే పూజలు చేశారు. కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ కనక మోతుబాయి,మాజీ జడ్పీటీసీ రూపావతిజ్ఞానోబాపుష్కర్,ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తొడసం నాగోరావ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

పోటీ పరీక్షల అభ్యర్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జనవరి 25 : నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైనన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జనవరి 25: తునికాకు సేకరణకు టెండర్లు వచ్చేలా కృషి చేసి, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెంచాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు కొరెంగ మాలశ్రీ, తునికాకు కల్లేదారుల సంఘం అధ్యక్షుడు చన్నాపురి కాశీనాథ్ కోరారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే కోవ లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం తర్వాత రెండవ పంటగా తునికాకు సేకరణ ఉందని దీని ద్వారా దాదాపు 30 వేల మంది ఉపాధి పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్, తునికాకు కళ్లేదారుల సంఘం నాయకులు తిరుపతి, హన్మంతు, అజీజ్, తిరుపతి,రవి, లక్ష్మణ్, సంతోష్, మంగయ్య, నగేశ్ తదితరులున్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- సిర్పూర్(టీ) ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు

గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్

సిర్పూర్(టీ), జనవరి 25 : కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్(టీ) ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద ఉజ్వల యోజన పథకం ద్వారా అందిస్తున్న గ్యాస్ కనెక్షన్‌లను 25 మంది లబ్ధిదారులకుఅందించారు. కార్యక్రమంలో నాయకులు నీరటి సత్యనారయణ, ఎల్ములే శంకర్, ఒడ్డెటి నాని, బనార్కర్ సాయి, శ్యాంరావ్, శంకర్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యశిబిరం ప్రారంభం
దహెగాం, జనవరి 25: మండల కేంద్రంలో బుజాడి లక్ష్మయ్య, బుజాడి కాళిదాసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత స్వర్ణామృత ప్రాశన ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్వీకులు ఆయుర్వేద వైద్యాన్ని నమ్మేవారని పేర్కొన్నారు. ఇక్కడ ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు సింగిల్ విండో చైర్మన్ కొండ్ర తిరుపతి గౌడ్, వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్, ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్, పిన్సిపాల్ అమరేందర్, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

రక్త నమునాలు పరిశీలిస్తున్న పీహెచ్‌సీ డాక్టర్ సుజిత్

రెబ్బెన, జనవరి 25 : విద్యార్థులు బలమైన పౌష్టికాహారం తీసుకుంటేనే ఎనిమీయా నుంచి రక్షణ పొందవచ్చని రెబ్బెన పీహెచ్‌సీ డాక్టర్ సుజిత్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఎనిమీయా కారణాలు, లక్షణాలు, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించి 100 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడారు. 8వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహిస్తామన్నారు. శరీరంలోని రక్తంలో ఐరన్‌శాతం తగ్గినప్పుడు త్వరగా అలసిపోవడం, నీరసంగా అనిపించడం, ఏకాగ్రత లోపిస్తుందన్నారు. రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, హెచ్ఎం విజయరాణి, ఉపాధ్యాయులు మేడి చరణ్‌దాస్, తుకారాం, ఫార్మసిస్ట్ సాగర్, సిబ్బంది శాంతాబాయి, వనిత, ఏస్తర్, సరోజ పలువురు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

- జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు

సర్పంచులను సన్మానిస్తున్న జడ్పీటీసీ అరిగెలా నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జనవరి 25: గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని ఆసిఫాబాద్ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ మల్లికార్జున్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు స్థానిక అధికారుల సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఐదేళ్ల పాలనలో ఆసిఫాబాద్ మండలంలోని పలు గ్రామపంచాయతీల సర్పంచులు సమస్యలను పరిష్కరించడంలో ముందంజలో ఉన్నారని అభినందించారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి తీవ్ర రూపం దాల్చినప్పుడు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సర్పంచులు కష్టపడ్డారని గుర్తు చేశారు. ఈ నెలతో సర్పంచుల పదవి కాలం ముగియనున్న సందర్భంగా వారిని సన్మానించి షీల్డ్‌లు అందజేశారు. సర్పంచుల పదవీకాలం పూర్తి అయినప్పటికీ వారు నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలను తెలుసుకొని అధికార దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని కోరారు. అంతకుముందు పలు శాఖలకు చెందిన సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో నీటి సమస్య లేకుండా చూడాలని, కరెంటు కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఆరు గ్యారంటీలో భాగంగా కొత్త రేషన్ కార్డులు, విద్యుత్ బిల్లులపై ఎటువంటి విధివిధానాలు రాలేదని సంబంధిత శాఖ అధికారులు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ రమేశ్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, ఎంపీ ఓ ప్రసాద్, మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు, అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

తుడుందెబ్బ మండల అధ్యక్షుడిగా తొడసం భాస్కర్

తొడసం భాస్కర్‌ను సన్మానిస్తున్న నాయకులు

తిర్యాణి, జనవరి 25: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండల కేంద్రంలో కుమ్రం భీం ఆదివాసీ భవన్‌లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్ కుమార్, సమావేశంలో సభా అధ్యక్షుడిగా తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు గేడం సుభాష్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో, ఇది వరకూ మండల అధ్యక్షుడిగా పని చేసిన ఆత్రం గోపాల్‌ను జిల్లా కార్యదర్శి ప్రమోట్ చేస్తూ తీర్మానించారు. అనంతరం తుడుందెబ్బ మండల గౌరవ అధ్యక్షుడు కొట్నక గణపతి, నూతన మండల అధ్యక్షుడిగా తొడసం భాస్కర్‌ను, ప్రధాన కార్యదర్శిగా రాయిసిడం వినోద్, ఉపాధ్యక్షులుగా రాయ్ సిడం జంగు, మడవి అంబారావు, గుండం వెంకటేశ్, సహాయ కార్యదర్శిగ గేడం సోనేరావు, ప్రచార కార్యదర్శి తొడసం దస్వంత్ రావు, సాంస్కృతిక కార్యదర్శిగా వెడ్మ గంగారాంను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక అతిథులుగా స్థానిక జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, ఆదివాసీ ఉద్యోగ సంఘం నాయకుడు కొట్నక ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శులు పెందోర్ మారుతి, వెడ్మ భగవంత్‌రావ్, జిల్లా ఉపాధ్యక్షులు పెందోర్ దర్ము, జిల్లా కార్యదర్శి ఆత్రం గోపాల్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు వల్క శ్రీధర్, రాయ్ సెంటర్ సార్ మెడిలు మడావి శ్రీరాములు, రాయ్ సిడం అచ్యుత్ రావు, ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

కాగజ్‌నగర్ ఎస్పీయం కాలనీ, జనవరి 25 : కాగజ్‌నగర్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి పీ.శంకర్ పెంచికల్‌పేట్ నుంచి ఈజ్‌గాం వెళ్లే మార్గంలో గురువారం సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ విషయమై ఈజ్‌గాం పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి తిరిగి బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగించారు. మొబైల్ ట్రేస్ చేయడంలో ప్రతిభ కనబర్చిన కానిస్టేబుల్ నయీంను ప్రత్యేకంగా అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
I, PASARTI RAMESH, S/O BUCHAIAH (Old name) R/o. H.No. 3-111/1, Laxmikanthapur, Mdl: Dandepalli, Dist: Mancherial. have Changed my Surname as PASARTHI RAMESH S/o BUCHAIAH (New Name).
NTK-317336

SALE DEED DOCUMENTS LOST
I MOHD ABDUL AHAD S/o. ABDUL QUADER, Age:59 years, Occ: Government Servant, R/o. H.No.6-47 Nal Sab Galli, Mudhole, R/M. Mudhole, Dist: Nirmal,That, on 29.12.2023 I was travelling on my bike from my house to my BSNL office with my bag in which my original sale deed bearing Doc. No. 1027/2004 was kept missed in the middle way If found please inform the following number.
Cell: 8985805112

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677